తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
14 మార్చి 2026
పేజీలు : 8

# గ్యాస్ కొరత లేదు.. అపోహలు వద్దు!

❑ఎల్ పి జి లభ్యతను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకొని పర్యవేక్షించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనంసాక్షి)** శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎల్ పి జి లభ్యతను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిల్వ కేంద్రాలు, డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో ఎల్పిజి స్టాక్ పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించడం తో పాటు నిల్వ ఉంచడం, మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్, అనధికార వినియోగాన్ని కట్టడి చేయాలని సూచించారు. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ చైర్మన్‌గా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కన్వీనర్‌గా ఉండగా, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, సంక్షేమ శాఖలు, ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సంగర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్లు వారి డెలివరీ సిబ్బంది వినియోగదారుల నుండి అదనపు ధరలు వసూలు చేయకూడదని, వినియోగదారులకు సరిపడా ఎల్ పి జి సిలిండర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సంక్షేమ సంస్థలు తమ వద్ద ఉన్న ఎల్ పి జి స్టాక్ లభ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. గృహ వినియోగ ఎల్ పి జి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, నిల్వ ఉంచడం వంటి చర్యలను కట్టడి చేయాలని, అలాంటి వారిపై ఎసెన్షియల్ కమాండెట్స్ యాక్ట్, 1955 లోని సెక్షన్ 6ం కింద కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్రంలో మిగతా 8లో

# ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలు

❑ నిందితుల అరెస్ట్

**వేములవాడ, మార్చి 13 (జనంసాక్షి):**
మోసం చేసి దోచుకున్న డబ్బులతో బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడులు దొరికిపోయిన నిందితుడివివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్.గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ , స్వగ్రామంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పని చేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోవడంతో, మళ్లీ బెట్టింగ్ ఆడేందుకు సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.అందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాధవుని రామరాజు (రిటైర్డ్ ఎం ఈ ఓ) ప్రతిరోజు వాకింగ్ కోసం ఓద్యారం గ్రామానికి వచ్చేవాడు.



మిగతా 11లో

# రైతులకు రైతు భరోసా ఇక లేనట్లేనా..?

❑ యాసంగి సీజన్ దాటుతున్న రాని పైకం ❑ అప్పుల పాలై ఆగమవుతున్న రైతులు
❑ ఇదేనా రైతు ప్రభుత్వం ప్రజాపాలన ❑ ప్రభుత్వంపై రైతులు మండిపాటు




**పిట్లం మార్చి 12 (జనంసాక్షి)**
యాసంగి సీజన్ దాదాపు ముగింపు దశకు చేరుకున్న రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయం మాత్రం ఇప్పటికీ అతి గతి లేకుండా పోయిందని రైతులలో ఆవేదన వ్యక్తం అవుతుంది సాగు పనులు పూర్తిచేసి పంటలు పొలాల్లో నిలిచిన ప్రభుత్వం చే హామీ ఇచ్చిన రైతు భరోసా పైకం మాత్రం రైతుల ఖాతాల్లో జమ కాలేదని రైతులు మండిపడుతున్నారు.

**వడ్డీలకు అప్పులు.. వేదనలో రైతులు**

పంటల కోసం విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేయడానికి రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. బ్యాంకుల్లో రుణాల ప్రక్రియ ఆలస్యం కావడం ప్రభుత్వ సహాయం రాకపోవడంతో రైతులు అప్పుల పాలై ఆర్థికంగా కుదేలవుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రతి సీజన్ కు ముందే పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాత్రం మౌనం ఎందుకు పాటిస్తుంది? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వంపై మండిపాటు**

రాష్ట్రంలో వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్నప్పటికీ రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడంలో మిగతా 8లో

# ఆరోగ్యం సహకరించక వ్యక్తి ఆత్మహత్య



కథలాపూర్, మార్చి 13(జనం సాక్షి )
కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన సైదు నర్సయ్య , తండ్రి: నర్సింహులు , వయస్సు: 56 సంవత్సరాలు, కులం; ముదిరాజ్ అనువ్యక్తి గత కొన్నిరోజులుగా ఆరోగ్యం సరిగా లేక అట్టి భాధ భరించలేక చింతకుంట శివారు లోని అలిసే గుట్ట మీద చెట్టు కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తన కొడుకు అయినా స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపినారు.

# జల్సాల కోసం దొంగతనం

❑ తిమ్మాపూర్ మండలంలో చైన్ స్నాచింగ్ కేసు ఛేదన
❑ ఐదుగురు నిందితుల అరెస్ట్:పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ శివారులో కారుతో మాటు వేసి చైన్ స్నాచింగ్.. నిందితులు జైలుకు..




**కరీంనగర్ బ్యూరో, మార్చి 13 (జనంసాక్షి) :**
తిమ్మాపూర్ మండల పరిధిలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి వైద్యుడి పై దాడి, చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు, బంగారు గొలుసు, నగదును స్వాధీనం చేసుకున్నమని తెలిపారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్ఎంపిగా పనిచేస్తున్నారని, నిందితుల్లో 4గురు స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాగా, ఒకరు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు. జల్సాలకు అలవాటు పడి, గతంలో అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి సంబంధించి యజమానికి చెల్లించాల్సిన రూ. 40,000 కోసం దొంగతనానికి పథకం వేశారు. ఒంటరిగా తిరిగే కొమురయ్య మెడలోని బంగారు గొలుసును లక్ష్యంగా చేసుకుని, ఈ నెల 11న కరీంనగర్‌లో ఒక స్విఫ్ట్ డిజైర్ కారును అద్దెకు మిగతా 8లో

## అధికారుల కార్యాలయం ముందు చెట్ల పర్యవేక్షణ ఎక్కడ



**గంభీరావుపేట మార్చి 13 (జనం సాక్షి);** అలాదకరమైన పచ్చదనం కొరకు పలు కార్యాల యాలు ముందట మొక్కలు నాటారు కానీ వాటి పర్యవేక్షణ మాత్రం చూడటం లేదు మండల ప్రజలు వివిధ పనులపై కార్యాలకు వచ్చే పోయే వారికి పచ్చని చెట్ల కింద  సేద తీర్చుకునే ందుకు మొక్కలు నాటారు, కానీ ఆ చెట్లకే పర్యవేక్షణ లేకుండా పోయిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని తాసిల్దార్ కార్యాలయం మరియు మేజర్ గ్రామపంచాయతీ ముందర చెట్లు నాటారు, కానీ నీరు పోయడం మరిచిపోయారు... ఆ చెట్లకు పర్యవేక్షణ లేకుండా పోయింది, ముందే వేసవి కాలం భగ భగ మండుతున్న ఎండలకు ఎక్కడ నిల్చోవాలో తెలవక ఉన్న చెట్ల కింద సేద తీర్చుకుందాం అంటే అవి గాస్త నీరు లేక ఎండు ముఖం పట్టాయి, వీటి పర్వేషణ ఎవరు చూడాలి.. అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు ఇవి ఇలా ఉంటే  పక్కనే మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయం ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం చూసి చూడనట్టు పోతున్నారు,ప్రభుత్వం చేపట్టినటువంటి మొక్కల పరిస్థితి ఏమిటి అని ప్రజల ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా పలు అధికారులు స్పందించి చెట్ల పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు

# బాకంసాయి కిరణ్ ఔదార్యం

### పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు అందజేత



**సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) :** ఈనెల 14న జరగనున్న పదవ తరగతి పరీక్షలలో ఆరవ వార్డు లోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ బాకమ్ సాయికిరణ్ శుక్రవారం దాదాపు 30 మందికి పరీక్ష ప్యాడులు పెన్నులు పెన్సిళ్లు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ప్రతి ఒక్కరు మొదటి ర్యాంకులో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని సాయికిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ కుమార్ ఆరెపల్లి కిరణ్ ,హేమన్ ,రాజు ,సోహన్ ,రాజు ,మామిడిపల్లి శ్రీకాంత్ ,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం

### స్థల పరిశీలన : అంచనాలపై చర్చ

**సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 7వ వార్డులో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ తెలిపారు.ఈ సందర్భంగా 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం యాదవ సంఘం కుల పెద్దలతో పాటు సంబంధిత ఏఈ రాజ్ కుమార్,తో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ అంచనాలు, నిర్మాణ విధానం, స్థల పరిశీలన తదితర అంశాలపై సవివరంగా చర్చించారు. త్వరలోనే పనులు ప్రారంభించి యాదవ కమ్యూనిటీకి ఉపయోగపడే విధంగా హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉట్లా వరప్రదీప్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్ ద్వారా యాదవ సంఘానికి చెందిన ప్రజలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలుగుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కులపెద్దలు, స్థానిక నాయకులు ,లపాల్గొన్నారు.



## చలో కొండగట్టు, బండి సంజయ్ మహా పాదయాత్రను విజయవంతం చేయండి

### మండలం నుండి 500 మంది కార్యకర్తల తరలింపు

### విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు,నల్ల మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) :** నేడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తలపెట్టిన చలో కొండగట్టు మహా పాదయాత్రను జిల్లాలోని బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు బిజెపి సీనియర్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం పిలుపునిచ్చారు.శుక్రవారం సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో పెద్ద మొత్తంలో బిజెపి కార్పోరేటర్లను గెలిపించుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్న శుభ సందర్భంగా హనుమాన్ కు మొక్కులు చెల్లించే కార్యక్రమంలో భాగంగా జరిగే మహా పాదయాత్రకు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయం నుండి ప్రారంభమయ్యే మహా పాదయాత్ర కొండగట్టు వరకు సాగుతోందని, ఈ మహా పాదయాత్రలో బండి సంజయ్ అభిమానులు బిజెపి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో హిందుత్వం కొనసాగుతుందని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండల మున్సిపాలిటీల నుండి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ శ్రేణులు హాజరవుతున్నట్లు, బండి సంజయ్ కు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతామన్నారు.విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం సీనియర్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి, మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, మాజీ సర్పంచ్ పల్లె ఓదెలు,మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లంక శంకర్,సీనియర్ బిజెపి నేతలు నాగుల మల్యాల తిరుపతి,కామని రాజేంద్రప్రసాద్,గజ బింకర్ పవన్, భూసారపు సంపత్,ఎర్రం సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో గ్యాస్  పెట్రోల్ కొరత లేదు

### కాంగ్రెస్ ఆరోపణలు అర్ధరహితం



**సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) :** అమెరికా ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ నేపథ్యంలో దేశంలో గ్యాస్ పెట్రోల్ కొరత ఏమాత్రం లేదని, నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతదేశం ముందుచూపుతో వెళ్తుందని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఏం మాట్లాడుతు న్నారో అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొందని, రాహుల్ గాంధీకి తెలియకుంటే తెలుసుకొని మాట్లాడాలని వారు హితవు పలికారు .రాహుల్ గాంధీ మాటలు చిన్నపిల్లల మాటల వలె ఉన్నాయని విమర్శించారు. రాజకీయరంగంలో, రాణించాలంటే రాహుల్ గాంధీకి కనీస పరిజ్ఞానం, ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో పెట్రోలు గ్యాస్ కొరత లేకుండా కావాలని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.దేశంలో రానున్న రోజులలో హిందుత్వం బలపడుతుందని తద్వారా బిజెపి దేశంలో రాష్ట్రంలో అధికారం ఖాయమని కడారి అశోక్ రావు నల్ల మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో బిజెపి పార్టీ శ్రేణులు పల్లె సదానందం,నారాయణస్వామి, రమేష్, లంక శంకర్, కామణి రాజేంద్ర ప్రసాద్, భూసారపు సంపత్,గజ బింకర్ పవన్, ఎర్రం సంతోష్ రెడ్డి, నాగుల మల్యాల తిరుపతి,కొమ్ము  యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ను ఘన సన్మానం



సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) : ఇటీవల జరిగిన మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా వేగోళం పద్మ అబ్బయ్యగౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో, శుక్రవారం పురం రమణ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

## ఎస్ఎస్సి పరీక్షల సన్నాహక సమావేశం



**గన్నేరువరం, మర్చి 13 (జనంసాక్షి):**గన్నేరువరం మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సి పరీక్షల సన్నాహక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన ఇన్విజిలేటర్లను ఉద్దేశించి చీఫ్ సూపరింటెండెంట్ మహేశ్వర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడేలా ప్రతి ఒక్క ఇన్విజిలేటర్ సహకరించాలని కోరినారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు అన్నిటిని కల్పించినట్టుగా తెలిపారు. అదేవిధంగా ఏ విద్యార్థికైనా ఇబ్బంది ఎదురైనట్లయితే అత్యవసర చికిత్స అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏఎన్ఎం కూడా అందుబాటులో ఉన్నట్లుగా తెలియజేశారు. విద్యార్థులు ఉదయం 8 గంటల వరకు చేరుకోవాలని ఇన్విజిలేటర్లు కూడా సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్ లతో పాటుగా ఇన్విజిటేర్లు రజిత శ్రీలత, అమర్నాథ్ యాదవ్, మల్లేశం, కిరణ్, ఇష్తకార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆవులు గేదెలకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

**గన్నేరువరం, మర్చి 13 (జనంసాక్షి):**గన్నేరువరం మండలంలోని శుక్రవారం ఖాసీంపేట గ్రామంలో ఆవులు గేదెలకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం సర్పంచ్ కర్నే చంద్రయ్య ప్రారంభించారు. గ్రామంలోని పాడి రైతులు వినియోగించుకొని పశుసంపద అభివృద్ధికి ద్రోహదాపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం గ్రామ అధ్యక్షుడు బద్దం తిరుపతిరెడ్డి,పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి బద్దం వెంకట్ రెడ్డి, జంగపల్లి లైవ్ స్టోక్ అసిస్టెంట్ విజయ్ భాస్కర్, పశు వైద్య సిబ్బంది బుర్ర దేవరాజ్, అజయ్ పాల్గొన్నారు.



# ఆకునూరి మురళి మాటలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దు

## తపస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి డిమాండ్



ముత్తారం మార్చి 13(జనంసాక్షి) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మంథని డివిజన్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డివిజన్ ఇంచార్జ్ బోనాల రవిందర్ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తపస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలపై పలు తీర్మానాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే విధంగా ముందుకు సాగాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకునూరి మురళి నివేదికను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవద్దు అని డిమైడ్ చేశారు . టీచర్ల జీతాలు,పిఆర్సిల గురించి కమిటీ ఎందుకు మాట్లాడలేదు అని అన్నారు.ఉపాధ్యాయుల డి ఏ లు తోపాటు హెల్త్ కార్డుల విషయం పైన ఎందుకు సిఫార్సు చేయలేదు అని మండిపడ్డారు.రాష్ట్ర విద్యా కమిటీ నివేదిక తప్పులతడకగా ఉంటుందని నూతన విద్యా విధానం 2020ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని తెలిపారు అంతేకాకుండా ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షన్ బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని కోరారు.దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ ను రద్దు పరచి ఓపిఎస్ ను అమలుపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో తపస్ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్ రావు,జిల్లా కార్యదర్శి సురేందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, దేవేందర్ రెడ్డి,శ్రీనివాస్, మంథని, రామగుండం మండల నాయకులు బొబ్బిలి ఉమాపతి రెడ్డి, శంకరయ్య, గోపి కృష్ణ, రమేష్,శ్రీనివాస్, తోపాటు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి :శ్రీనివాస్

## జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



కరీంనగర్ టౌన్ మార్చి 13 ( జనం సాక్షి )కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఆజఈఎ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి (ఆజూూ) శ్రీనివాస్ ప్రారంభించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 18 జట్లు ఈ పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ బయటపడుతుందని, క్రీడలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.రోజంతా ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో జట్లు అద్భుతంగా ప్రదర్శన కనబర్చాయి. ఫైనల్ మ్యాచ్ లో రాంనగర్ జట్టు విజేతగా నిలవగా, గంగాధర జట్టు రన్నర్స్ గా నిలిచింది. పోటీల అనంతరం విజేతలకు బహుమతులను ఆఖీ బండారి రాజ్ కుమార్, ఆజఈఎ జిల్లా కార్యదర్శి నరేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆజ ఈఎ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సహాయ కార్యదర్శి అరవింద్, నాయకులు విజయ్, అజేయ్, సీను, మహేష్, కేతన్, అర్జున్ తదితరులు, క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

- రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ
- ప్రమాదాల నివారణపై అవగాహన




గోదావరిఖని, జనంసాక్షి :స్థానిక వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన?ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం అనర్థాలు",సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ,మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం,శక్తిని క్రీడలు,చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా,వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు.నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితుల వుతున్నారని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారును నడిపే సమయంలో సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు.సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్లను తీసుకోవద్దని చెప్పేవారని,ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు,మెసేజ్ ల రూపంలో జరుగుతోందని వివరించారు.మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్తులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు.అందువల్ల ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్ను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని,అప్రమత్తంగా ఉంటేనే నేరాల నుంచి రక్షణ పొందగలమని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పోలీస్ కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం?అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష,పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## యంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి



మల్లాపూర్, మర్చి13(జనంసాక్షి) మండలంలో మూడు పరీక్షా కేంద్రాలలో 436మంది విద్యార్థులు శనివారం నుండి పరీక్షలకు హాజరు కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి తెలిపారు.అలాగే ఇట్టి పరీక్షల నిర్వహణకు ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్ లు ముగ్గురు డిపార్ట్మెంటల్ అధికారులతో పాటు 30 మంది ఇన్విజిలేటర్లను, వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించి వారికి ఈ రోజు శిక్షణను నిర్వహిన్చినట్లు, మరియు పరీక్షా సెంటర్ లలో పరీక్షా ఉన్నరోజు 6-9 తరగతులకు పాఠశాల మధ్యాహ్నం 1:00 నుండి 5:00 గంటల వరకు మిగతా రోజులు 8:00 గంటల నుండి 12:30 గంటల వరకు నిర్వహించబడును అని మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి వివరించారు . కార్యక్రమంలో చీఫ్ సూపెరింటెండెంట్లు ఆకుల శ్రీనివాస్ , చంద్రమోహన్ రెడ్డి గట్టు శ్రీనివాస్ తో పాటు పరీక్ష సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



ముత్తారం మార్చి 13(జనంసాక్షి) ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే 28 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల తోపాటు హాల్ టికెట్లను పాఠశాల చైర్మన్ సంగెం పద్మ శుక్రవారం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడు తాయ న్నారు.ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు తోపాటు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన పోరుమల్ల సన్ రైస్ స్కూల్ విద్యార్థులు



మేడిపల్లి, మార్చి13(జనంసాక్షి):మెట్ పల్లి వివేకానంద స్టేడియంలో మార్చ్ 6 నా జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో పోరుమల్ల గ్రామంలోని సన్రైస్ స్కూల్ విద్యార్థులు అయిండ్ల షారోన్ ఆగస్టిన్ 600 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, చొప్పరి విరాట్ 60 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించి మార్చ్ 15 నా హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కి ఎంపికైనట్లుగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయల్ తెలిపారు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి కృషి చేసిన పి ఇ టీ దార దిలీప్ ను, ఎంపికైన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ తౌటి తిరుపతి రెడ్డి, అధ్యక్షులు మరియు గ్రామస్థులు అభినందించారు.

# కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కె.పున్నం చందర్



**సిరిసిల్ల టౌన్ మార్చి 13 (జనం సాక్షి)** కార్మికులు పొగ త్రాగడం, మద్యం సేవించడం మానుకోవాలని నేత కార్మికులకు డాక్టర్ ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ సూచించారు. శుక్రవారం కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక వెంకట్రావు నగర్ లోని నేత కార్మికుల కోసం మనోవికాస సదస్సును ఏర్పాటు చేసి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కె.పున్నం చందర్ మాట్లాడుతూ నేత కార్మికులు సమయానికి భోజనం చేయడం, నిద్రపోవడం లాంటివి అలవాటు చేసుకోవాలని అన్నారు. వ్యాయామం, ధ్యానం వల్ల మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ, బూర శ్రీమతి, రాపెల్లి లత, కార్మికులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాల పంపిణీ



**ముత్తారం మార్చి(జనంసాక్షి )**ముత్తారం మండలం హరిపురం గ్రామంలో రైతలకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలన్న దృక్పథంతో ఆర్థికల్చర్ నుండి రైతులకు కూరగాయల విత్తనాలను జరిగిందని స్థానిక సర్పంచ్ మెంగని సమత తిరుపతి శుక్రవారం తెలిపారు.గ్రామానికి చెందిన రైతులు అధికారుల సూచనలను అనుసరిస్తూ నాణ్యమైన విత్తనాలను వాడాలని రైతులకు వారు సూచించారు. విత్తనాల సాగు విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా వ్యవసాయ శాఖ అధికారులకు గాని హార్టికల్చర్ అధికారులకు తెలియజేయాలని వారు తెలిపారు.అనంతరం గ్రామ రైతులకు సర్పంచ్ చేతులమీదుగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాజశేఖర్, గ్రామపంచాయతీ కార్యదర్శి తాళ్ళపెల్లి నవ్య,వార్డ్ సభ్యులు ఎజ్జ రాజేష్ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణా తరగతులు



**ముత్తారం మార్చి 13(జనంసాక్షి )**వార్డు సభ్యుల శిక్షణ తరగతులు గత ఐదు రోజులుగా మండల కేంద్రమైన ముత్తారం రైతువేదికలో శుక్రవారం విజయవంతం ముగిసినట్లుగా మండల ఎంపిడిఓ సురేష్తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డుసభ్యులందరికీ ఐదు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతులు అనంతరం ఆన్లైన్లో సభ్యులకు ఎగ్జామ్ నిర్వహించి హాజరైన వారందరికీ సర్టిఫికెట్స్ అమదజేసినట్లుగా తెలిపారు.ఐదు రోజులపాటు ట్రేనీలుగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు బుర్ర రాజేందర్, దిలీప్ లకు అభినందనలు తెలిపారు

# ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ మార్చి 13 (జనం సాక్షి)**రామాయణాన్ని సంస్కృతంలో నుంచి తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబా జయంతి వేడుకలను ముస్తాబాద్ మండల కేంద్రములో శాలి వాహన యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.మొల్ల మాంబ చిత్రపటానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ రామాయణాన్ని సరళంగా తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.రాబోయే మొల్లమాంబా జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు.

# వరద నీటి కాలువల్లో పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

## రామగుండం నగర పాలక మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**వరద నీటి కాలువల్లో పూడిక తీత పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీరుస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు . రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా చేపట్టిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలిం చడానికి శుక్రవారం తెల్లవారుఝామున్నే 3, 48, 49 డివిజన్ లలో పర్యటించి మురుగు నీటి కాలువలను పరిశీలించారు. సాయిలీల హోటల్ ప్రక్క నుండి ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలో చేపట్టిన పూడిక తీత పనులను పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాలువ నిర్మించకపోవడం , పది సంవత్సరాలుగా సరిగా పూడిక తీయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి పరిసరప్రాంత వాసులు భరించలేని దుర్గంధంతోపాటు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మల్కాపూర్ శివారు లో నిర్మిస్తున్న సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నుండి టీచర్స్ కాలనీ వరకు వరద నీటి కాలువ కాంక్రీట్ నిర్మాణం చేపట్టి ఒక్క నీటి చుక్క కూడా నిలిచిపోకుండా సాఫీ గా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నగరంలోని అన్ని ప్రదాన కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ సంధర్భంగా ఆయన స్వయంగా జెసిబి యంత్రాన్ని ఆపరేట్ చేసి ముళ్ళ పొదలు, పిచ్చి చెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ లతో పాటు డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. రామన్, టి పి ఎస్ నవీన్ , వార్డు అధికారులు , సానిటరీ ఇన్స్పెక్టర్లు ,జవాన్లు , మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో కవిత జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక 5 ఇంక్లైన్ లోని అమ్మ పరివార్ అనాథ ఆశ్రమములో తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కేకే కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు అందె సదానందం, సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ కవిత తెలంగాణ జాగృతిని స్థాపించి సాంస్కృతిక ఉద్యమాన్ని చేస్తూ చారిత్రక వారసత్వ సంపదను కాపాడుతూ తెలంగాణ ఉద్యమములో కీలక పాత్రను పోషించిన గొప్ప నాయకురాలని,బతుకమ్మను విశ్వవ్యాప్తంగా నిలిపిన ఘనత కవితక్కకు దక్కుతుందని,ప్రజల కోసం నిత్యం కోట్లాడుతూ ప్రత్యక్ష పోరాటాలు చేస్తున్న గొప్ప నాయకురాలని పేర్కొన్నారు,కవిత నిండు నూరేళ్ళు సంతోషముగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బొగ్గుల సాయికృష్ణ, సీనియర్ నాయకులు పత్తి రాజిరెడ్డి, సునీల్, హెచ్ఎంఎస్ నాయకులు సతీష్ , ఆశ్రమం నిర్వాహకులు మంద నాగరాజు,కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**మల్లాపూర్, మర్చి13(జనంసాక్షి)** మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి, ఆయాగ్రామల లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా ఫ్రైడే -డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ దోమల నియంత్రణకు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' పాటించాలని, ఇళ్లలో, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వ్యాప్తిని అరికట్టవచ్చు,ప్రతి శుక్రవారం ఇళ్లలో ఉన్న కూలర్లు, ట్యాంకులు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ఇతర పాత్రలలో నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేసి, పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,కార్యదర్శి శ్రీనివాస్,బిల్ కలెక్టర్ జగన్,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, ఎం.డీ షబ్బీర్,అరికుప్పల రాజం, అంగన్వాడీ కార్యకర్తలు ఇందిర, వసంత, రాధ, గంగా భవాని,వసంత, జయ,జీవన్ నాయక్,ఏ.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ పునరుద్ధరణపై పరిశీలన

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో వార్డుల అభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ రాజు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనంసాక్షి)**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక ప్రజా ప్రతినిధులు వేగంగా స్పందిస్తున్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి ఉన్న వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ వాటర్ ప్లాంట్ సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఏళ్ల తరబడి మూతపడటంతో స్థానిక ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ పుల్కం రాజు స్వయంగా ప్లాంట్‌ను సందర్శించి సాంకేతిక లోపాలను పరిశీలించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం సూచనల మేరకు వార్డు లోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. త్వరలోనే ఈ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు పూర్తి చేయించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా చైర్మన్, కౌన్సిలర్ పరిశీలించారు. కేంద్రంలో కల్పిస్తున్న వసతులు,పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ విన్నపానికి వెంటనే స్పందించి వార్డులో పర్యటించిన చైర్మన్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అయన వెంట మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ను సద్వినియోగం చేసుకోవాలి

## ఏఎంసీ ఛైర్మన్ చేలుకల తిరుపతి



**రుద్రంగి మార్చి 13 (జనం సాక్షి)**రుద్రంగి మండలంలోని రైతు వేదికలో ఆత్మ (ఏ .టి.ఏం. ఏ.) ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు ముందుగా ఇవ్వబడిన ప్రశ్నావళి ఆధారంగా వారి సమాధానాలను విశ్లేషించి వ్యవసాయంలో ఉన్న లోపాలను గుర్తించి వాటిపై చర్చించబడింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రంగి ఏఎంసీ ఛైర్మన్ చేలుకల తిరుపతి పాల్గొని మాట్లాడుతూ...ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ను సద్వినియోగం చేసుకోవాలి రైతుల ను కోరారు.రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి బోయిన్‌పల్లి ప్రణీత,రైతులకు సమగ్ర పోషక నిర్వహణ విధానం మరియు సమగ్ర పురుగు మరియు వ్యాధి నియంత్రణ విధానం గురించి వివరంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా పంటలను రక్షించడంలో వేపనూనె, స్టిక్కీ ట్రాప్స్, లైట్ ట్రాప్స్ వినియోగం ఎంతో ముఖ్యమని వివరించారు.అలాగే పంటల విభిన్నీకరణ ప్రాముఖ్యతను రైతులకు తెలియజేస్తూ,ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యతను వివరించి బోయిన్‌పల్లి ప్రాంతంలోని రైతులను ఉదాహరణగా చూపిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.రైతుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని కూరగాయల సాగు మరియు వాటి నిర్వహణపై కూడా వివరించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియదర్శిని,రుద్రంగి సర్పంచ్ గండి నారాయణ,వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, ఇనామిల్, రైతులు సుమారు 30 మంది మరియు డీలర్లు గడ్డం నర్సారెడ్డి, నరేష్, శేషిదర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది.

# దేవుడా మా ఉపాధ్యాయుడిని కాపాడండి



**ముత్తారం మార్చి 13(జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కానుగంటి అంజయ్య గత నెలలో గొంతు క్యాన్సర్ తో హైదరాబాదులోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరడం జరిగింది.ఆసుపత్రిలో చేరిన నుంచి చికిత్స కోసం 30 లక్షలకు పైగా ఖర్చు చేసినప్పటికి పూర్తిస్థాయిలో వైద్యం అందక నరకయాత్ర అనుభవిస్తున్నటువంటి తమ ఉపాధ్యాయున్ని కాపాడుమని పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు,తోటి ఉపాధ్యాయులు గ్రామస్తులు శుక్రవారం గ్రామంలోని అభయాంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించి ప్రభుత్వానికి, స్వచ్ఛంద సంస్థలకు దాతలకు తమ ఆవేదనను వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేగోళపు సదానందం, గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, ఎంఖఅ ఛైర్మన్ నీలం శోభ, గ్రామ కార్యదర్శి రవీందర్ అంగన్వాడీ కార్యకర్త తిరుపతమ్మ, వార్డు మెంబర్లు తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయులు గ్రామస్తులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాటలు కాదు చేతలే అంటున్న పెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర అధ్యక్షులునాగెల్ల దేవానంద్




**ముస్తాబాద్ మార్చి 13( జనం సాక్షి)**అందరూ అంటూ ఉంటారు సమాజం కోసము ఏదో ఒకటి చేయాలి అని.చాలా మంది చేస్తూ ఉంటారు తమ తమ పరిదిలో ఆ తర్వాత చూద్దాము లే.. అనే దోరణిలో ఉంటుంటారు. ఎందుకంటే ఆర్థిక ఇబ్బందులు కూడా అందులో ఒక బాగము. ప్రతీ సారి కార్యక్రమాలు చేయాలంటే దాతలు కూడా కావాలి కానీ ప్రతీ కార్యక్రమానికి వారిని సంప్రదించాలి అంటే నామోషీ. కానీ.గత రెండు దశాబ్దాల కాలం నుండి నేను గమనిస్తున్న తెలుగు నాయకత్వం గంజి జగన్ బాబు కంటె అశోక్ మరియు వారి కార్యవర్గం. వారిని ఈ సంధర్బంగా అభినందిస్తున్నాను. ( మహారాష్ట్ర తెలుగు మంచ్) అని వారది అని ( ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ మహారాష్ట్ర) అని మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ ) అని ఏదో ఒక రూపంలో యావరేజిగా ×నెలకు రెండు పెద్ద కార్యక్రమాలు చేస్తూ తెలుగువారి ఘనత ను చాటి చెపుతున్నారంటే గొప్ప విషయమే. 2014లో సంక్రాంతి సంబరాలు× ముంబాయి మరియు చుట్టుపక్క జిల్లాలలో ఒక ప్రభంజనం సృష్టించింది. వారది ద్వారా ముంబాయి తెలుగు ప్రజలకు ఇతర రాష్ట్రాల తెలుగు ప్రజలకు మధ్యలో ఒక వారదిలా పని చేసింది. రకరకాల సామాజిక సాంస్కృతిక ఆద్యాత్మిక కార్యక్రమాలతో ఎప్పుడూ ఏదో ఒకచోట అలజడి సృష్టిస్తూనే ఉంది ఇక గరికపాటి నర్సింహారావు 2024 యా 2025 లో మొత్తం 7 ప్రోగ్రామ్స్ ముంబాయి చెంబూర్, పోవాయ్, ఐరోలీ, ఖార్ ఘర్, భీవండీ , సోలాపూర్ లలో ఘనంగా నిర్వహించిన ఘనత ఎంతైనా మెచ్చుకోతగ్గ విషయమే. ఇక ఇప్పుడు ప్రత్యేకంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారిని ఈ (నెల) మార్చి 14 , 15 శని ఆదివారాలు రెండు రోజులు ఆయన అమూల్యమైన ప్రవచణాలు అందజేసేలా చేసారు .నేను ఎందుకు ప్రత్యేకంగా వీరి గురించి రాయాలనుకున్నానంటే వీరిలో ఒక ప్రత్యేకమైన శ్రద్ద ఉంది మహారాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రభుత్వం దృష్టిలో తెలుగువారేమీ తక్కువ కాదని. నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి సభ 500 నుండి 1000 మందికి పైగా హాజరయ్యేలా చూస్తారు. హాల్స్ లోనే ఉంటాయి ప్రోగ్రామ్స్. లు టిఫన్ లు కూడా అందజేస్తారు. ఖర్చు కు వెనుకాడేదే లేదు. డోనర్స్ కూడా ఉత్సాహంగా నిదులు అందిస్తున్నారు ప్రోగ్రామ్స్ సక్సెస్ అవుతున్నాయి. ఇష్టం ఉన్నా లేకపోయినా ముంబాయి మరియు చుట్టుపక్క జిల్లాల తెలుగు ప్రముఖులు అందరూ అన్ని ప్రోగ్రామ్స్ కు హాజరు అవుతున్నారు. ( కొందరు హాజరు కాకపోవచ్చు అది వేరే విషయం.) ముఖ్యంగా ఇప్పుడు.మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ కి కూడా ఆ గంజి జగన్ బాబు ఆ కంటె అశోక్ గార్లే పెద్ద దిక్కు అయ్యారు. మనకు ఇష్టం ఉన్నా కష్టమైనా ఇది ఒప్పుకోవలిసిన విషయమే. ఈ సందర్భంగా శ్రీ గంజి జగన్ బాబు గారిని శ్రీ కంటె అశోక్ మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యులను అందరినఅభినందిస్తున్నాను మరిన్ని సామాజిక , సాంస్కృతిక , సాహిత్య , ఆద్యాత్మిక కార్యక్రమాలతో మీ టీం మరింత ముందుకు సాగాలని ఆశిస్తున్నాను. దేవానంద్

# రైతుకు పరిహారం చెక్కు అందచేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనంసాక్షి)**వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామానికి చెందిన గుండం నర్సయ్య కు చెందిన గేదె కొన్ని రోజుల క్రితం ప్రమాద వశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. ఈ క్రమంలో శుక్రవారం బాధిత రైతుకు అర్బన్ సెస్ డైరెక్టర్ రేగులపాటి చరణ్ రావు ఆధ్వర్యంలో రూ 40 వేల పరిహార చెక్కును అందజేశారు.అయన వెంట చంద్రగిరి గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్, ఉపసర్పంచ్ ఈర్నాల రాజు, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, గుండం దేవయ్య, నరేష్ పాల్గొన్నారు.

## సిద్దిపల్లె ఉప సర్పంచ్ ను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లి గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ కొత్తపల్లి సతీష్ తల్లి కొత్తపల్లి రాజమలమ్మ ఇటీవల మరణించగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎస్ అన్వర్ వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితో పాటు సిద్దిపల్లి గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల మహేష్ గౌడ్, ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డ్ మెంబెర్ పంజా సాయిరాం గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు లల్లు, ఛత్రపతి యువసేన అధ్యక్షులు మల్యాల గట్టయ్య తదితరులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**ముస్తాబాద్ మార్చి 13 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి పేర్కొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కలిపి మొత్తం 555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.ఇందులో బాలురు 307 బాలికలు 248 మంది విద్యార్థులు కాగా,జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో జరిగే పరీక్షలకు రెండు కేంద్రాల్లో 30 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.ఈ కేంద్రాల్లో వాటర్,విద్యుత్, ఫర్నిచర్ సర్వం సిద్ధం అయినట్లు తెలిపారు.ఇద్దరు చీటింగ్ స్క్వార్డ్స్,చంద్రశేఖర్, మనోహర్, ఇద్దరు డీఓలు విధులు నిర్వహిస్తారని మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.



# రంజాన్ కానుకల పంపిణీ



**మంథని, ( జనంసాక్షి) :** రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ కు సంబంధించి మైనార్టీ కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రంజాన్ ఈద్ కా తోఫా ను శుక్రవారం మైనారిటీ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ ఛైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ఎమ్మా ర్వో ఆరిఫ్ ఖాన్ , వైస్ ఛైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి,జమ మస్జిద్ ప్రెసిడెంట్ ఫయాజ్, పాలక వర్గ సభ్యులు కుర్ర నూకల కమల్, స్రవంతి మద్దికట్ల,జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మి,యేల్లంకి వంశీధర్ గార్లు,ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మల్లాపూర్, మర్చి13(జనంసాక్షి)** ఏ ఎల్ ఓ కృష్ణ సాగర్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ దన్ పెన్షన్ పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మెట్పల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ పేర్కొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని మానస మీసేవ కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు పథకాల గురించి వివరించారు. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల గల అన్ని రంగాల కార్మికులు ఇందుకు అర్హులని తెలిపారు. కార్మికునికి 60 సంవత్సరాల తర్వాత ప్రతినెల 3 వేల పెన్షన్ అందుతుందని తెలిపారు. పథకంలో చేరేవారు వారి వయస్సు 60 సంవత్సరాలు వచ్చేంతవరకు బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ ద్వారా చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సాంబారి శంకర్, గంప మనోహర్,చిప్ప రాజశేఖర్, రుద్ర రాంప్రసాద్, స్థానిక నాయకులు సిరిపురం రవీందర్, మోరపు గంగారాజం ,లేబర్ కార్డు కలిగిన కార్మికులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## కామారెడ్డిలో ఘనంగా కవయిత్రి మొల్ల మాంబ 586వ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనం సాక్షి)**మొల్ల మాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలనిటీఆర్కేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నారు.తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహా తొలి తెలుగు కవయిత్రి ఆత్మకూరి కుమ్మర మొల్ల మాంబ 586 వ జయంతిని కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్కేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్, నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల తన ప్రతిభతో తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించుకుంటూ కుమ్మరి సంఘం నాయకులు మొల్ల జీవితం, సాహిత్య సేవలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, సంతోష్ కుమార్,భూమయ్య, విట్టల్, సత్యనారాయణ, బిక్షపతి, రమేష్, సత్యం, అంజయ్య, కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మం డలం కన్నాల గ్రామపం చాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి సమావే శాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాద వ్ మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేం ద్రాలకు సర్పంచ్ లను చైర్మన్ లుగా నియమించడం అభినందనీయమని అన్నారు. అనం తరం బాలమృతం ప్యాకెట్లు, కోడిగుడ్లు పిల్లల తల్లులకు సర్పంచ్ గట్టయ్య చేతుల మీదు గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఉపసర్పంచ్ గాదె దివ్య, వార్డు సభ్యులు ముసుకుల కృష్ణవేణి వంగల కీర్తన కావాటి రజిత పరుషవేన అనిల్ చిదురాల సురేందర్ రెడ్డి ఆశ వర్కర్ పుష్ప గ్రూపు సభ్యురాలు స్వప్న, సంజీవరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బీ జాతీయస్థాయి పోటీలకు 'సరస్వతి' విద్యార్థి



**రామడుగు(జనంసాక్షి):** జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలకు రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో అన్విత తృతీయస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్వితను విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ వినాయక్, ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.

# ఎన్ఎస్ఎస్. వింటర్ క్యాంప్ కార్యక్రమం 7వ రోజు నివేదిక

### ఆరోగ్య అవగాహన కార్యక్రమం వైద్య శిబిరం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 13 (జనం సాక్షి) ఎన్.ఎస్.ఎస్. వింటర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సహకారంతో వైద్య శిబిరంనిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మరి ప్రైమరీ హెల్త్ సెంటర్ సదాశివ నగర్ కు చెందిన డాక్టర్ మారుతి రావు ముఖ్య అతిథిగా మరియు వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు.డాక్టర్ మారుతి రావు విద్యార్థినులకు మాసిక శుభ్రత గురించి అవగాహన కల్పించారు. మాసిక సమయంలో శుభ్రత పాటించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.అలాగే అనీమియా గురించి ప్రత్యేకంగా వివరిస్తూ దాని కారణాలు, ప్రారంభ లక్షణాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇనుము అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవడం మరియు అవసరమైనప్పుడు వైద్య చికిత్స తీసుకోవడం గురించి విద్యార్థినులకు సూచనలు ఇచ్చారు.పోషకాహారం పై కూడా అవగాహన కల్పిస్తూ ప్రోటీన్లు, విటమిన్లు, ఇనుము మరియు ఇతర సూక్ష్మ పోషకాలు అధికంగా ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంత అవసరమో వివరించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మారుతి రావు ఫార్మసిస్ట్ వందన మరియు ఆశా వర్కర్లు కలిసి విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనీమియా లక్షణాలు ఉన్న విద్యార్థినులకు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారి రక్తంలోని ఇనుము స్థాయిని పరిశీలించారు పరీక్ష ఫలితాల ఆధారంగా అనీమియా ఉన్న విద్యార్థినులకు ఇనుము మాత్రలు మరియు అవసరమైన మందులు డాక్టర్ మారుతి రావు సూచించారు.అలాగే కాలేజ్ వెల్నెస్ సెంటర్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వను కూడా పరిశీలించారు. అందులో పారాసిటమాల్ జ్వరం మరియు నొప్పి నివారణకు, ఐరన్ టాబ్లెట్లు అనీమియా నివారణకు, గ్యాస్ట్రిక్ సమస్యల మందులు, మరియు సెఫిక్సిమ్ యాంటీబయాటిక్ టాబ్లెట్లు వంటి మందులు సక్రమంగా నిల్వలో ఉన్నాయో లేదో తనిఖీ చేసి విద్యార్థుల అవసరాల కోసం అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ఆరోగ్యంపై ముఖ్యమైన అవగాహన కల్పించబడింది మరియు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే అవకాశం కలిగింది.

# చెస్ బోర్డుల పంపిణీ



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలంలోని గల 32 ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ఆర్ఐ శ్రీనివాసరెడ్డి ముసుగు సహకారంతో ప్రతి పాఠశాలలో చదువుతున్న ప్రతి 20 మందికి ఒక్క చెస్ బోర్డు చొప్పున 106 చెస్ బోర్డులను స్థానిక రామడుగులోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులకు చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు కలిగి ఉండాలని, మేదోసంపత్తి ఎదుగుదల, ఆత్మవిశ్వాసం, సరియైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండేలా, తీర్చిదిద్దేందుకు చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, రూపా రాణి, కే సురేష్ చెస్ నెట్వర్క్ ప్రోగ్రాం మేనేజర్, విద్యాసాగర్ రామడుగు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## 45 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పిట్లం మార్చి 13(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ..గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి ఆశలు కల్పించి , జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా ఇవ్వకుండా మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అయితే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నిజంగా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేసే దిశగా పనిచేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజంగా ఇల్లు అవసరమైన పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్, ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ అవేజ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శపథం రెడ్డి సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఇమ్రోజ్, మోయిన్, నవీన్ పిట్లం మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం భూపతిరాజు శ్రీనివాస్ వర్మలను కలిసిన ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనం సాక్షి)**కామారెడ్డిలో పారిశ్రామిక వాడ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు, శ్రీనివాస్ వర్మ ను దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చెయటమే కాకుండా జిల్లా కేంద్రంతో పాటు 7 మండలాలలో యువతకి, మహిళలకిఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సంఘటితంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మకి విన్నవించినట్టు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యావంతులైన యువకులు, మహిళలకి కొదవ లేదని, వారిని భాగస్వామ్యం చేస్తూ పరిశ్రమలు నెలకొల్పితే ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి చెందిన ప్రాంతంగా కామారెడ్డి ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేసి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఇతర విభాగాల వారితో సమగ్ర విచారణ చేపడతామని మంత్రి సూచించినట్టు తెలిపారు.

# మంథని మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## వార్డుల వారిగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి

## ప్రభుత్వం పథకాలు ప్రజలకు అందేలా పనిచేయాలి

### నూతన పాలకవర్గానికి సూచనలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మున్సిపల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యుల మొదటి సాధారణ సమావేశానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ? నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు వార్డుల వారిగా కమిటీలు ఏర్పరుచుకోవాలని మంత్రి సూచించారు. కమిటీ నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. వార్డు సమస్యలన్నింటినీ ఓపికగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. త్రాగునీరు, వీధి దీపాలు, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనులు మొదలైనటువంటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. వచ్చేది వేసవికాలం కౌన్సిలర్లు అప్రమత్తతో ఉండాలని తెలిపారు. ప్రజలకు అవసరమైనటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా తగు చర్యలు చేపట్టాలని వివరించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలు ఇబ్బంది పడకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాచరణ చేపట్టాలని వివరించారు. మున్సిపల్ వార్డులో ప్రతి ఒక్క అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని వివరించారు. తదుపరి మెప్మా విభాగంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు స్వయంగా పనికిరాని వస్తువులతో తయారు చేసిన సృజనాత్మక వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, ఏరుకల స్రవంతి రమేష్ బాబు, పోతరబోయిన శ్రీలత క్రాంతి కుమార్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, మారుపాక నిహారిక నాగరాజు, వేముల లక్ష్మి సమ్మయ్య, ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ మహిళా సిబ్బంది, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

## విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**హుజూరాబాద్, మార్చి 13 (జనంసాక్షి) :** ఏడాది పాటు చదవిన చదువుకు పరీక్ష రూపంలో ప్రతిభను వెలికి తీసే సమయం ఆసన్నమైంది. గంపెడాశలు పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే సమయం వచ్చింది. పరీక్షల్లో రాణించి విజయం సాధించే తరుణం ప్రారంభమైంది. పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లను సర్వం సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు, వసతులను పూర్తి చేశారు. హుజూరాబాద్ మండలంలో 821 మంది (439 బాలురు, 382 బాలికలు) విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కానున్నారు. ఇందుకు గాను మండలంలో 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి ప్రశ్నాపత్రాలను పంపించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల నుంచి 291, గురుకులాల నుంచి 235, ప్రైవేట్ పాఠశాలల నుంచి 295 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 230 మంది (126 బాలురు, 104 బాలికలు), హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 220 మంది (114 బాలురు, 106 బాలికలు), జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది (103 బాలురు, 97 బాలికలు), జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 171 మంది (96 బాలురు, 75 బాలికలు) విద్యార్థులు హాజరువుతున్నట్లు తెలిపారు. చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరిండెంట్‌గా ఈ అనురాధ, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ గా రాచకొండ పవన్ కుమార్‌లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరిండెంట్?గా వూరుగొండ సత్యప్రసాద్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా తిరుణహరి పవన్ కుమార్ లు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరిండెంట్ గా జి. సమ్మిరెడ్డి , డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా ఏ. శ్రీభవాని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరిండెంట్ గా బొరగాల తిరుమల, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా బత్తిని మారుతీ ప్రసాద్ లు వ్యవహారించనున్నారు. ఈ 4 పరీక్ష కేంద్రాలలో 34 గదులు, 41 మంది ఇన్విలేటర్స్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, ప్రతి సెంటర్‌లో వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు లోనికి తీసుకెళ్లకూడదని, విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఆలోచించి నిదానంగా పరీక్ష రాస్తే అత్యధిక మార్కులు సాధింవచ్చని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ సూచించారు.

# పదవ తరగతి పరీక్షలు ఒత్తిడితో కాకుండా ఇష్టంగా రాయాలి

### జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్

**ఎడపల్లి, మార్చి 13 ( జనంసాక్షి ) :** ఈనెల 14వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను ఒత్తిడితో కాకుండా ఇష్టంగా రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలతో పాటు గ్రామంకు పేరు ప్రతిష్టలు తేవాలని జైతాపూర్ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి నాగుల రాజు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు జైతాపూర్ గ్రామ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, గ్రామ సర్పంచ్ అయిన నాగుల రాజు గౌడ్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టాలు, పెన్నులతో పాటు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని వారిలో చైతన్యం నింపి పోగొట్టారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి పదవ తరగతి ఒక పునాది లాంటిదని అందువల్ల ఈ పరీక్షలలో మెరుగైన మార్కులు సాధించాల్సి ఉంటుందన్నారు. అయితే పరీక్షలు అంటే భయంతో కాకుండా ఇష్టంతో రాయాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రతిభ ఉంటుందని అది గ్రహించి ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా తమ ప్రతిభను వెలికి తీయాలని ఆయన కోరారు. మెరుగైన మార్కులు సాధించడం ద్వారా పాఠశాల పేరుతో పాటు గ్రామం పేరు, మండలం పేరు, జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో తీసుకొచ్చే విధంగా విద్యార్థులు ఆహ్లాదమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సర్పంచ్ నాగుల రాజు గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ భార్గవ్, వార్డు మెంబర్లు ప్రధానోపా ధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు సుమంత్, సాయిబాబా, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పెరిక పల్లిలో ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సైదాపూర్ మార్చి 13 (జనం సాక్షి)** సైదాపూర్ మండలంలోని పెరికపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రతిమ ఆస్పత్రి మరియు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోతరాజు బబిత డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బబిత మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని, ప్రజలందరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన ప్రతిమ ఫౌండేషన్ సూపర్ స్పెషాలిటీ వైద్యుల బృందం రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మొత్తం 350 మంది రోగులకు వివిధ విభాగాల్లో వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ కీళ్ల వ్యాధుల, ఆప్తమాలజీ కంటి పరీక్షలు, గైనకాలజీ స్త్రీ రోగ విజ్ఞానం, ?డెంటల్ దంత వైద్యం, పీడియాట్రిక్స్ చిన్న పిల్లల వైద్యం ?మెరుగైన చికిత్స కోసం ?పరీక్షలు చేయించుకున్న వారిలో తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రతిమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండారం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, ఉప సర్పంచ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలు ప్రవీణ్, బిక్షపతి, బుచ్చయ్య, వార్డు సభ్యులు రేణుక కొమురయ్య, రవీందర్, ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీత, మండల ఆర్గనైజర్లు మండల జంపయ్య, బాషా, విక్రం, మార్కెటింగ్ అధికారి వినాకర్, ,స్థానిక వార్డు సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

## బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఘన సన్మానం



**బోధన్, మార్చి 13 ( జనంసాక్షి ) :** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ స్వగృహంలో శుక్రవారం బోధన్ పట్టణ కమిటీ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు నూతనంగా ఎన్నిక అయిన ముషీర్ బాబా, గుమ్ముల అశోక్ రెడ్డి, ఆఫ్రీన్ అజార్, ముబీన్, లక్ష్మి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, బోధన్ పట్టణంలోని 38 వార్డుల సమస్యలపైన అందరూ కౌన్సిలర్స్ కలసికట్టుగా పోరాడాలని దానికి బీఆర్ఎస్ పట్టణ కమిటి మీతో కలసి ఉంటామన్నారు. గెలిచిన కౌన్సిలర్లకు పట్టణ కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెంజర్ షేర్ఫ్.రవి. జకీర్.హరీష్. తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి గ్రామస్తుల ఘన సన్మానం

**ఎడపల్లి, మార్చి 13 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ శుక్రవారం బదిలీ పైన వారి సొంత జిల్లాకి వెళ్లడంతో పోచారం గ్రామ పంచాయతీ మరియు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు సన్మానం చేయడంతో పాటు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సేవలు గుర్తుండిపోతాయని గ్రామస్తులు కార్యదర్శి సేవలను కొనియాడారు. గ్రామంలో మంచినీటి వసతి, మురికి కాలువల శుభ్రం, వీధి దీపాల ఏర్పాటులో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. బదిలీపై తమ స్వంత జిల్లాకు వెళ్ళడం హర్షదాయకమని అయితే అక్కడ కూడా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, ఉప సర్పంచ్ పూజిత, మాజీ సర్పంచ్, బిజెపి ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, పాలకవర్గం, గ్రామాభివృద్ధి కమిటీ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరత లేదు.. అపోహాలు వద్దు!

ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగ దారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అమెరికా- ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడి నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహాలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయి లో తిప్పి కొట్టారు. ఇటువంటి గందం గోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రు లకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తం గా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరిం చారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన తెలిపారు.అపోహాలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడిన వారిని ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అపోహ లను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం ఎప్పటి కప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# జల్సాల కోసం దొంగతనం

తీసుకుని మాటు వేశారని, ఈ నెల 11న రాత్రి 11:30 గంటల సమయంలో కొమురయ్య నేదునూర్ నుండి తన మోటార్ సైకిల్ పై వస్తుండగా, నిందితులు కారులో వెంబడించారు. నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద అతడిని అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఆయన మెడలోని తులం బంగారు గొలుసు, రూ.1,000 నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సిపి ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సి.ఐ, సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం (మార్చి 13) రోజు ఉదయం 8:00 గంటలకు ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడమే కాకుండా, కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. పెనుగొండ అబినైజర్ (19), గుండ్లపల్లి, పంబాల నాగరాజు (19), గుండ్లపల్లి, గుజ్జేటి మధువర్ధన్ (19), బొట్లవనపర్తి (పెద్దపల్లి జిల్లా) మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (19), నుస్తులాపూర్ మరో బాల నిందితుడు. నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు (టిఎస్08 ఈఎఫ్ -3389), ఒక తులం బంగారం గొలుసు, ?4 మొబైల్ ఫోన్లు, రూ.1,000 నగదు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన కరీంనగర్ రూరల్ ఏసీపి విజయ కుమార్, తిమ్మాపూర్ సి.ఐ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. కాలనీ ఎస్.ఐ అన్వర్, కానిస్టేబుళు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్‌లను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనం సాక్షి)**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష చేపట్టారు. జిల్లాల్లో మ్యాపింగ్ శాతాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు.అలాగే డెమోగ్రాఫికల్‌గా సమానమైన ఎంట్రీలు గుర్తింపు, వాటి పరిశీలనపై చర్చించారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించే అంశంపై పలు సూచనలు చేశారు కు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో వీణ, తహసీల్దార్ హిమబిందు, కలెక్టర్ కార్యాలయం ఎన్నికల సూపరింటెండెంట్ పాల్గొన్నారు.





# రైతులకు రైతు భరోసా ఇక లేనట్లేనా..?

నిర్లక్ష్యం చూపుతోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి రైతు సంక్షేమమే ముఖ్యమని చెప్పే ప్రభుత్వం, పెట్టుబడి సాయం విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పుల భారంతో రైతులు ఆగమవుతున్న వేళ, తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు రైతు భరోసా పై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వకపోతే, రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేసుకుంటున్నారు.

**గత ప్రభుత్వమే మంచిగుండే రైతు బంధు టైం కు వస్తుండే**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతు బంధు ను ప్రతి సీజన్ కు ముందే వస్తుండే విత్తనాలకు, ఎరువులకు, కూలీలకు అవసరానికి ఉపయోగపడుతుండే ఇప్పుడు టైం కు రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**ఉపాసి నర్సింగ్ రావు, రైతు**
**పిట్లం మండలం ధర్మారం గ్రామం**



# ఇంకుడు గుంత పనులను పరిశీలించిన ఎంపిడిఓ

రామగిరి జనం సాక్షి :01
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ లో జరుగుతున్న ఇంకుడు గుంత పనులను శుక్రవారం ఎంపిడిఓ బద్రి శైలజరాణి పరిశీలించారు. రాంనగర్ లో మురికి కాలువ కు ఆఖరు లో ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు ఈ పనులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, పిఆర్ ఏఈ వరలక్ష్మి, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పున్నం మణితేజ, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసుల సత్తా.. రాష్ట్ర స్థాయి క్రీడల్లో 11 పతకాలతో అదరహో!

## పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన 11 పథకాలు సాధించిన క్రీడాకారులు: ఎస్పీ అభినందన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 13 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. మొత్తంగా 11 పతకాలతో 1 రజతం, 10 కాంస్యం పతకాలు సాధించి సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్'లో కామారెడ్డి జిల్లా పోలీస్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 11 పతకాలు 1 రజతం, 10 కాంస్యం సాధించారు. జిల్లాకు గర్వ కారణంగా నిలిచిన విజేతలను, టీం ఇంచార్జ్ అయిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రత్యేకంగా అభి నందించి, వారికి పతకాలు అందజేశారు.



క్రీడాకారులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పోలీసు విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించ డానికి క్రీడలు ఒక దివ్యౌషధంలా పని చేస్తాయని, ఇవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను, క్రమశిక్షణను పెంపొంది స్తాయని తెలిపారు. గెలుపు ఓటములు సహజమని పేర్కొంటూ, పతకాలు సాధిం చిన వారు జాతీయ స్థాయిలో రాణించేలా మరింత పట్టుదలతో కృషి చేయాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దు కొని భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

పోటీల ఫలితాల్లో భాగంగా, టేబుల్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో పీసీ జి. తిరుపతి రజత పతకం సాధించగా, ఆర్చరీలో పీసీ ఎన్. సరిచంద్, పవర్ లిఫ్టింగ్ 66 కిలోల విభాగంలో పీసీ జనకిరామ్, రెజ్లింగ్ 92 కిలోల విభాగాల్లో పీసీ బాలరాజ్, ఏఆర్‌పీసీ జె. అంకోష్, మరియు 97 కిలోల విభాగంలో ఏఆర్‌పీసీ ఎన్. ప్రభు కాంస్య పతకాలు గెలుచు కున్నారు. మహిళా విభాగంలో 30 కిలో మీటర్ల సైక్లింగ్‌లో డబ్ల్యూపీసీ ఎం. రాజిత, కబడ్డీ పోటీల్లో డబ్ల్యూహెచ్‌సీ డి. బుజ్జి, డబ్ల్యూపీసీ బి. సవితారాణి, డబ్ల్యూపీసీ ఎం. రేఖ, డబ్ల్యూపీసీ కె. ప్రియాంకల బృందం కాంస్య పతకాలతో జిల్లా కీర్తిని చాటారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**○పెద్దపల్లి డీసీపీ బీ. రాంరెడ్డి ○సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన**

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 13 (జనంసాక్షి):** మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని పెద్దపల్లి డీసీపీ బీ. రాంరెడ్డి సూచించారు. శుక్రవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ ఆధ్వర్యంలో భవానీ గార్డెన్ లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, "మత్తు పదార్థాల వినియోగం-అనర్థాలు", సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు డీసీపీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ,మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని, ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారును నడిపే సమయంలో సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానా స్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని,అప్రమత్తంగా ఉంటేనే నేరాల నుంచి రక్షణ పొందగలమని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పోలీస్ కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, పోలీస్ సిబ్బంది సీహెచ్. రాజయ్య, ముదుగంటి కనుకయ్య,రాజ్‌కుమార్, పూర్ణచందర్, దేవేందర్, శ్రీలత, మహిళలు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.





## పట్టణ సమస్యలపై దృష్టి సారించాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి,మార్చి 13(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన బడ్జెట్ మరియు సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి సంబంధించిన ఆదాయం-ఖర్చుల వివరాలు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక వసతుల,అభివృద్ధి తాగునీటి సరఫరా పారిశుధ్యం రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిలర్లు తమ అభిప్రాయాలను వెల్లడించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ మా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత ఈ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే కి మున్సిపల్ కమిషనర్ కి వైస్ చైర్ పర్సన్ కి మరియు కౌన్సిలర్లకు స్వాగతం తెలుపుతూ మొదటి సమావేశం సందర్భంగా ఎజెండా లోని మొదటి అంశం 500)-రూపాయలకు అంతక్రియలు మా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం సంతోషకరం పట్టణంలో పారిశుధ్యం తాగునీటి సరఫరా రోడ్ల మనమత్తులు వీధి దీపాల ఏర్పాటు వంటి పనులను ప్రాధాన్యంగా తీసుకొని, 36 వార్డుల్లో సమస్యలపై దృష్టి సారించాలని వార్డులో ప్రజలకు మౌలిక వసతులతో పాటు త్రాగునీరు,పారిశుద్ధం పై దృష్టి పెట్టి వార్డు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ప్రతి కౌన్సిలర్ పై ఉందని వారికి అన్ని విధాల సహకరించి వారి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం నూతన కౌన్సిలర్ గా గెలుపొందిన వారందరినీ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్,గౌరవ కౌన్సిలర్లు,మేనేజర్ లింగయ్య,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,అకౌంటెంట్ నాగవేణి,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి ఒంటి పూట బడులు

**- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**



**పెద్దపల్లి,మార్చి 13 (జనంసాక్షి) :** ఈ నెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని సమస్త ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు,ప్రభుత్వ ఆమోదం పొందిన ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒంటి పూట బడులు నడపాలని తెలిపారు.పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉన్నట్లయితే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలను నడపాలని,ఇట్టి నిబంధనలు ఏదైనా పాఠశాల యాజమాన్యం ఉల్లంఘించినట్లు దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 23న గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గొంగడి ధర్నా

**సలేంద్ర రాములు యాదవ్. జిల్లా అధ్యక్షులు**

**పెద్దపల్లి,మార్చి 13(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తేదీ 23-03-2026 సోమవారం రోజున పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన కార్యక్రమం "గొంగడి ధర్నా" నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములుయాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గొర్రెల కాపరులు తమ సంప్రదాయ దుస్త్రమైన గొంగడి ధరించి కలెక్టరేట్ వద్దకు చేరుకొని తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయనున్నారు. గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలు,1)మార్కెట్ స్థలాల పరిరక్షణ,2గొర్రెల పెంపకానికి సంబంధించిన సబ్సిడీలు3).పశు వైద్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ ధర్నా ద్వారా డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం పూర్తిగా శాంతియుతంగా మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని మండలాల గొర్రెల కాపరులు, రైతులు,సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.అదేవిధంగా,ఈ నిరసన కార్యక్రమం ద్వారా గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సలేంద్ర రాములుయాదవ్, జిల్లా అధ్యక్షులు, మేకల నర్సయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి,దాడి చంద్రమౌళి యాదవ్, పెద్దపల్లి మండలఅధ్యక్షులు.తదితరులున్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలలకు ఆటల పోటీలు





**యైటింక్లయిన్ కాలనీ మార్చి 13 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని ఎన్‌సిఓఎ క్లబ్, జియం కార్యాలయం నందు శుక్రవారం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ముందుగా పోటీల్లో పాల్గొంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పోటీలను ప్రారంభించారు. బెలూన్ గ్లాస్, బాల్ ఇన్ ద బాస్కెట్, లెఫ్ట్ అండ్ రైట్ తదితర పోటిలు నిర్వహించగా పోటీలలో అధికారుల సతీమణులు, సింగరేణి ఉద్యోగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉద్యోగులు సుమారుగా వందమంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 18న జరగనున్న మహిళా దినోత్సవం నాడు జీఎం బండివెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఏజీఎం(ప) పీ. అరవింద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ లీలావతిరాముడు, క్లబ్ సెక్రటరీ ప్రసాధీని, ఎన్‌సిఓఎ క్లబ్ సభ్యులు, సేవా సమితి కోఆర్డినేటర్ అనూష, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**- పెంచికల్ పేట్ గ్రామ గౌడ సంఘం సభ్యులు**



**పెద్దపల్లి,మార్చి 13(జనంసాక్షి) :** కమాన్పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు రేణుక ఎల్లమ్మ దేవి శిలా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక పురోహితులు అరవింద్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవానికి 15వ తేదీ, విగ్రహ ప్రతిష్టాప కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, లోక సంరక్షణ, గ్రామ సంరక్షణకై భక్తులందరూ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.అదేవిధంగా ఈనెల 22న ఉదయం ఏడు గంటలకు గ్రామ పోచమ్మ బోనాలు, 24న సాయంత్రం రేణుక ఎల్లమ్మ బోనాలు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు. గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్ మాట్లాడుతూ ఈనెల 15న రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజలు,గ్రామ నాయకులు,పార్టీలకు అతీతంగా పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈరోజు జరిగిన పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇంటర్ రెండవ సంవత్సర పరీక్ష ప్రశాంతం

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**- ఇంటర్ రెండవ సంవత్సరం కెమిస్ట్రీ 11 / కామర్స్ 11 / పరీక్షకు (97%) మంది విద్యార్థులు హాజరు**



**పెద్దపల్లి,మార్చి 13(జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సర పన్నెండవ రోజు పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సర కెమిస్ట్రీ 11/ కామర్స్ 11/ భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (4253) మంది హాజరు కావాల్సి ఉండగా, (4166)మంది హాజరు కాగా,(87) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్ద బైరి నారాయణ కుటుంబానికి న్యాయం చేస్తాం

◆ ఆర్థిక లావాదేవీల కారణంగా ఆగిన అంతక్రియలు ◆ గ్రామస్తులు న్యాయం చేస్తామని తీర్మానం

ఆర్మూర్,మార్చి13(జనంసాక్షి):
ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం గుత్ప గ్రామంలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో వేగంగా దూసుకు వచ్చి కారు బోల్తా పడి పెద్ద బైరి నారాయణ గురువారం అక్కడికక్కడే మృతి చెందిన విషయం విధితమే.సజావుగా సాగాల్సిన మృతుడు పెద్ద బైరి నారాయణ అంత్యక్రియలు ఆర్థిక లావాదేవిల కారణంగా ఆగిపోయాయి.వారి కుటుంబ సభ్యులు అదే గ్రామానికి చెందిన మహేందర్,పెద్ద బైరి నారాయణ వద్ద నుండి రెండున్నర ఎకరాల భూమిని తన పేరున మార్చుకున్నాడని ఇంటి ముందు శవంతో ధర్నా చేసేందుకు యత్నించారు.ఈ విషయమై గ్రామస్తులకు,కులస్తులకు ఎలాంటి సమాచారం చెప్పకుండా మహేందర్ గ్రామం నుండి పారిపోయాడు.ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిత వాతావరణం చోటు చేసుకోవడంతో పోలీసులు చేరుకొని పికెట్ వేశారు.ఈ క్రమంలో మృతుడు పెద్ద బైరి నారాయణ ధహన సంస్కారాలు ఆగకుండా ఉండేందుకు గ్రామస్తులు సంఘ భవనంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మహేందర్ విషయంలో పెద్ద బైరి నారాయణకు న్యాయం చేస్తామని పలు తీర్మానాలు చేశారుమహేందర్ వద్ద అఖిల్ హోమ్స్ లో మృతుడు మేనేజర్ గా పనిచేసే వాడని గ్రామస్తులు చెప్పారు.నారాయణ వద్ద నుండి రెండున్నర ఎకరాల భూమిని తన పేరు మీదుగా మార్చుకున్నారని ఆరోపించారు.మృతుడికి ఆస్తిపాస్తులు లేవని మృతుడికి చెందిన భూమిని కుటుంబ సభ్యులకు ఇప్పించే విధంగా ఇద్దరికీ సమన్యాయం చేస్తామని గ్రామస్తులు తెలిపారు.అలాగే రూ.16 లక్షలు, రెండు ఎకరాల భూమి విషయంలో మృతుడు చనిపోవడంతో మహేందర్ అబద్దాలు చెప్తున్నారని బంధువులు ఆరోపించారు.డబ్బులు ఇచ్చిన విషయం శవం ముందు చెప్పాలని ఫోన్ లో పలువురు నిలదీశారు.తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పి మహేందర్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు.గ్రామ సర్పంచ్,కుల పెద్దమనుషులు గ్రామ ప్రజలు, నాయకులు మృతుని తల్లికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి తీర్మానం చేశారు.దీంతో







మృతుడు పెద్ద బైరి నారాయణ అంత్యక్రియలు అందరి సమక్షంలో సజావుగా జరిపి ముగించారు.




## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

సుల్తానాబాద్,మార్చి 13(జనంసాక్షి) :
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కోదాటి సాయికిరణ్ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సర్పంచ్ సాయి కిరణ్ కోరిక మేరకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల్ రావు రేకుర్తి కంటి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా 250 మందికి పైగా వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకున్నారు. 36 మందిని రేకుర్తి ఆస్పత్రికి ఉచిత శస్త్ర చికిత్స నిమిత్తం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల్ రావు మాట్లాడుతూ కంటి సమస్యలతో ఏ ఒక్క నిరుపేద వ్యక్తి బాధపడకూడదని సదుద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గ్రామ సర్పంచ్ సాయికిరణ్ మాట్లాడుతూ తమ గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుమలరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఓగులాపూర్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ..**

**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి**



చిగురుమామిడి మార్చి13 (జనంసాక్షి):
గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ లో మంజూరైన 4లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్ కు,6లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను గ్రామ ప్రజాప్రతిధులను కోరారు.ప్రభుత్వ పాఠశాల్లో పిల్లల సంఖ్య పెంచితే ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులకు త్రాగునీరు అందక ఇబ్బంది అవుతుందని సర్పంచ్ రమాదేవి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే చేతిపంపును తొలగించి సింగిల్ ఫేస్ మోటర్ ను బిగించి విద్యార్థులకు త్రాగునీరు అందించడంతో విద్యార్థులు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్,ఉపసర్పంచ్ శంకరి స్వరూప,వార్డ్ సభ్యులు జెల్ల అజయ్,ఎండ్రా నారాయణ,దొడ్ల సుగుణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నారాయణరెడ్డి,గట్టు ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఏండ్రా అనిల్,వివో అధ్యక్షులు ఏండ్రా మహేశ్వరి,ఫీల్డ్ అసిస్టెంట్ కావ్వంపెల్లి రవి,మిషన్ భగీరథ ఉద్యోగి రాజయ్య చేతి పంప్ మెకానిక్ ఓదేల్,కావ్వంపెల్లి లక్ష్మణ్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కళలకు ప్రతిరూపం అల్ఫోర్స్ టైనీటాట్స్ - ప్రైమరీ విభాగం "సంచిత" పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి**




కరీంనగర్ బ్యూరో, మార్చి 13 (జనంసాక్షి) :
సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆనందంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని దామెర్ల ప్రీతి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ బి.మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గారితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "సంచిత" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు తప్పనిసరిగా పుస్తక పఠనంతో పాటు పలు విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని తద్వారా వారికి ఆ విషయాలలో పట్టు సాధిస్తారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జరుగుతున్నదని, వారు అవలంబించే విద్యా విధానం తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు ఒక గొప్ప అవకాశమని అభివందిస్తూ విద్యార్థుల అభివృద్ధికై ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నరేందర్ రెడ్డిని అభినందించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆ లక్ష్యాల సాధనకై ప్రతినిత్యం కృషి చేయాలని, తల్లిదండ్రులు ఏర్పరచిన లక్ష్యాలను సైతం చేరుకొని అగ్రగామిగా నిలవాలని వారు చెప్పారు.డాక్టర్ కెప్టెన్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ఒక క్రమశిక్షణతో పాటు లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం చాలా అవసరమని, లక్ష్యాలను చేదించడం ద్వారా ద్వారా సమాజంలో తగిన గుర్తింపుతో పాటు ఉత్తమమైన స్థానాలను స్థిరపడతామని అభిప్రాయపడ్డారు. ఆల్ఫోర్స్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ అదృష్టవంతులని భావించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అలరింప చేశాయని, నాటికలు ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దండి

◆మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేయండి
◆అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం
◆కొత్త కలెక్టరేట్ పనుల పరిశీలన



**కరీంనగర్ బ్యూరో, మార్చి13 (జనంసాక్షి) :** మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేసి కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కొత్త కలెక్టరేట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసి పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని, కలెక్టరేట్ మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఫినిషింగ్ పనులు, మిగిలి ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి అంతస్తులో ఎక్కడా ఎలాంటి పనులు పెండింగ్లో ఉంచవద్దని, వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైపులైను పనులు పకడ్బందీగా చేపట్టాలని, అన్ని పనులను సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు పనుల నిర్వహణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో కె.మహేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, ఎలక్ట్రికల్ ఈ ఈ కమలేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట 7వ వార్డు బి ఎల్ ఓ పై

# ఉన్నతాధికారులకు ఫిర్యాదు

## కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర



**జమ్మికుంట,మార్చ్ 13 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు లో మహిళా సంఘాల ఆర్పీగా, బి ఎల్ ఓ గా వ్యవహరిస్తున్న మహిళ అదే వార్డు లో మూడు ఓట్లు కలిగి ఉన్నదని, ఆ మూడు ఓట్లు వినియోగించు కున్నదని, అలాగే ఆమె కుమారునికి కూడా రెండు ఓట్లు ఉన్నాయని ఇవన్నీయు ఆమె ఉద్దేశపూర్వకంగా చేసినదా, లేక వేరే వారి ప్రోత్బలంతో ప్రలోభాలకు లొంగి చేసినదా అని మాకు అనుమానం ఉన్నందున అట్టి ఓట్లపై విచారణ జరిపించి అవి నిజమేనని తెలితే ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆమెను విధుల నుంచి తొలగించి మాకు న్యాయం చేయగలరని జమ్మికుంట మండల తహసిల్దార్ ని, కమిషనర్ ని కోరామని జమ్మికుంట మున్సిపాలిటీ లోని 7వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నింటి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ బి ఎల్ ఓ గా విధులు నిర్వహిస్తున్న సదరు మహిళ ఆమె ఓటునే ఒకటే వార్డులో మూడు వేరు వేరు అడ్రస్ లు మార్చి చేర్చడం వెనక ఆంతర్యం ఏమిటని, దొంగ ఓట్లు ఉంటే తొలగించాల్సిన ఆమె ఎవరికి మేలు చేయడానికి అలా చేసిందని దాని ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. వార్డులో ఎవరైనా నూతనంగా ఓటు హక్కు కావాలన్నా,మరణించిన ఓట్లను ఓటర్ లిస్టు నుండి తొలగించాలన్న బిఎల్ఓల పాత్ర కీలకం అలాంటిది వారే బి ఎల్ ఓ గా విధులు నిర్వహిస్తూనే ఇలా ఒకటే వార్డులో రకరకాల ఐడీలతో మూడు చోట్ల ఓటును చేర్చడం ఏంటని ఆయన అన్నారు. ఇలాంటి బిఎల్ఓ ల వలన ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని,ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఒకే వార్డులో మూడు ఓట్లు కలిగి ఉన్న ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆర్పి గా, బిఎల్ఓ గా విధుల నుండి తప్పించాలని లేకుంటే ఇలాంటి సంఘటన లు మరిన్ని పునరావతం అవుతాయని వారన్నారు.

# బోయిన్ పేట్ సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేసిన 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ సమావేశానికి ముఖ్య అతిధి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి బోయిన్ పేట్ లోని పలు సమస్యల మీద 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి వినతి పత్రం సమర్పించారు. 1.కల్లు మండువా నుండి బొక్కల వాగు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో కలసి 20 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం.., 2.బోయిన్ పేట్ లోని గల్లీలలో మిగిలి ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, 3.బోయిన్ పేట్ కు 3 మంచి నీటి బోర్లు, 4.బోయిన్ పేట్ లో నిరుపేదలు ఎక్కువ ఉండడం వల్ల ఇందిరమ్మ ఇల్లు లు అధికంగా మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. వీటికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీలత క్రాంతి తెలియజేశారు.



# పద్మశాలి సంఘ అభివృద్ధికి సహాయం

**ఆర్మూర్,మార్చి13(జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో పద్మశాలి 6వ తర్ప సంఘం అభివృద్ధి కొరకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ రూ.10 వేలు సంఘం అధ్యక్షులు ఆత్మ చరణ్, సంఘం పెద్దలు విజయ్ కుమార్ లకు శుక్రవారం అందజేశారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీలు రాజకీయాలు మరింత ముందుకు రావాలని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకమై ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆర్టీసీ అప్రెంటిస్ ఇంటర్వ్యూలు : మార్చి 17న కరీంనగర్‌లో నిర్వహణ



**కరీంనగర్ టౌన్ మార్చి 13 ( జనం సాక్షి )** ఆర్టీసీ కరీంనగర్ రీజియన్లోని టెక్నికల్, నాన్ టెక్నికల్ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా అప్రెంటిషిప్ కు, 24 ఫిబ్రవరి, 2026 వరకు https://nats.education.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకున్న అభ్యర్థులకు వారి వారి మెరిట్ ఆధారంగా తేది: 17.03.2026 మంగళవారం రోజున జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలయజేయడం జరిగింది. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్ కాపీలతో పాటు 2 సైజ్ ఫోటోలతో హాజరు కావలసి వుంటుంది. ఈ విషయంలో ఇంకా ఏదైనా వివరణ కావాలనుకున్న అభ్యర్థులు రీజనల్ మేనేజర్, కరీంనగర్ గారి కార్యాలయములో తేది: 16.03.2026 సోమవారం రోజున ఆఫీసు పని వేళల్లో సంప్రదించాలని కరీంనగర్ రీజియన్ ప్రాంతీయ అధికారి తెలపడం జరిగింది.

# లక్షలాది మందికి ఆర్థికాభివృద్ధి.. విశ్వకర్మ యోజనపై మేయర్ ప్రశంసలు

## విశ్వకర్మ యోజన స్కీం లబ్ధిదారులకు టూల్ కిట్స్ పంపిణీ చేసిన మేయర్ కోలగని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో,మార్చి 13 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజనలో భాగంగా ట్రైనింగ్ పూర్తయిన వారికి 1500 రూపాయల విలువ గల టూల్ కిట్స్ ను చింతకుంట లో శుక్రవారం రోజున కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పంపిణీ చేశారు. స్థానిక బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దేశంలోని లక్షలాది మంది లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని, 18 రకాల వృత్తుల వారికి శిక్షణ సర్టిఫికెట్, మూడు లక్షల వరకు రుణ సదుపాయం ఈ పథకం ద్వారా పొందవచ్చు అన్నారు. ఇలాంటి మంచి పథకాలను అమలుపరుస్తున్న నరేంద్ర మోడీ, కరీంనగర్లో స్కీం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కొత్తపల్లి మండలంలో అత్యధికంగా 1200 మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకాన్ని వినియోగించుకునేలా కృషిచేసిన సిఎస్సి సెంటర్ నిర్వాహకులు అనిల్, రాజేశ్వరి లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్, బిజెపి సీనియర్ నాయకులు సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బుల్లి సూరి, దాసరి రవి, అవినాష్, పెరుమాండ్ల సురేష్ , లుక్క రాజు ఆదర్శ్ శీను, నరేష్, ధీరజ్ లతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలు

## ❑ నిందితుల అరెస్ట్

ఈ పరిచయాన్ని ఉపయోగించుకున్న సాయితరుణ్, రామరాజుతో స్నేహం పెంచుకుని అతని దగ్గర డబ్బులు కాజేయాలనుకొని, ఒకరోజు రామరాజు ఇంటికి వెళ్లి,అతని మొబైల్లో ఫోన్ పే, పేటీఎం అప్లికేషన్లు సరిగా పనిచేయడం లేదని చెప్పి కొత్త పిన్ నంబర్లు సెట్ చేస్తానని నమ్మబలికాడు.తనకు గుర్తుండేలా పిన్ నంబర్లు మార్చాడు.ఆతరువాత రామరాజు తిరుపతి దర్శనానికి వెళ్లాలని చెప్పడంతో, దర్శన టికెట్లు, ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని నమ్మించి అతని మొబైల్ తీసుకున్నాడు. అలా రామరాజుకు తెలియకుండా అతని ఫోన్ పే, పేటీఎం ద్వారా విడతల వారీగా మొత్తం రూ.18,46,885/- ను ఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు.తర్వాత ఆ డబ్బులను హరీష్ ద్వారా బెట్టింగ్ యాప్‌లో సాయితరుణ్ ఐడీలకు ట్రాన్స్ఫర్ చేయించి బెట్టింగ్ ఆడాడు.ఇందుకు ప్రతిగా హరీష్‌కు కమిషన్ రూపంలో దాదాపు రూ.1 లక్ష ఇచ్చాడు. అయితే ఆ మొత్తం డబ్బు కూడా బెట్టింగ్‌లో పోయింది.రామరాజు టికెట్ల గురించి అడిగినప్పుడల్లా సాయితరుణ్ వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు మోసపోయానని గ్రహించిన రామరాజు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై బోయినపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు.అనంతరం వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు, ఈ క్రమంలో నిందితుడు కొంతకాలం ఉత్తరప్రదేశ్‌లోని దేవాలయాలకు వెళ్లి అక్కడే ఉండి, తరువాత తిరిగి ఓద్యారం వచ్చి హరీష్‌ను ఫోన్ చేసి వెంకట్రావుపల్లి గ్రామంలోని రాజన్న హోటల్ వద్దకు రమ్మనగా సాంకేతికత ఆధారంగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ సాయి తరుణ్, హరీష్ లను అరెస్ట్ చెసి వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు , నగదు 80,000 నగదు స్వాధీన పర్చుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఫోన్‌పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

